క్లుప్తంగా

బీమా తక్షణ సహాయం

జామి: మండలంలోని జన్నివలస గ్రామానికి చెందిన నలబాటి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణసహాయంగా ప్రభుత్వం రూ.10 వేలు మంజూరు చేసింది. నగదును మృతుడి భార్య లక్ష్మికి సర్పంచ్ సీరెడ్డి చందునాయుడు మంగళవారం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి బి.భారతి, వెల్ఫేర్ అసిస్టెంట్ డి.అప్పారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు, సామగ్రి వితరణ



విద్యార్థినిలకు క్రీడా దుస్తులు సామగ్రి అందజేస్తున్న విలేజ్ మైండ్స్ కంపెనీ ప్రతినిధులు

చీపురుపల్లి: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో 275 మంది విద్యార్థినిలకు మెరకముడిదాం మండలం ఊటపల్లికి చెందిన విలేజ్ మైండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు స్పోర్ట్స్ డ్రెస్‌లు, క్రీడా సామగ్రి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

సత్తాచాటిన ధర్మవరం విద్యార్థులు



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం ఉమామహేశ్వరరావు

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో సత్తాచాటారు. అండర్-14,17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించిన పలు క్రీడల్లో పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు మంగళవారం చెప్పారు. విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి హెచ్ఎం అభినందించారు.

చెత్త సేకరణ బుట్టల పంపిణీ

దత్తిరాజేరు: ప్రభుత్వం సమకూర్చిన చెత్త సేకరణ బుట్టలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు మంగళవారం అందజేశారు. అలాగే మండల కేంద్రంలో ప్రజలకు చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలానికి 20 వేల చెత్త సేకరణ బుట్టలు వచ్చాయని చెప్పారు. ప్రతీ ఇంటికి వీటిని పంపిణీ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూ చించారు. ఈఓపీఆర్డీ వాణిశ్రీ, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఏఓ శివాజీ పాల్గొన్నారు.

మూడోవిడత రీసర్వే ప్రారంభం

గంట్యాడ: వైఎస్సార్ జగనన్న భూరక్ష- భూహక్కు పథకంలో భాగంగా మండలంలోని 11 గ్రామాల్లో మూడోవిడత భూరీసర్వే ప్రారంభించామని తహసీల్దార్ పి.నీలకంఠేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రేగుబిల్లి, పెంట శ్రీరాంపురం, వసంత, గొడియాడ, తాటిపూడి, కొండతామరపల్లి, నందాం, గింజేరు, కొత్తవెలగాడ, వసాది గ్రామాల్లో సర్వే ప్రారంభం అయిందని చెప్పారు. మొదటి విడతలో 4, రెండో విడతలో 10 గ్రామాల్లో సర్వే పూర్తి చేసామని స్పష్టం చేశారు. వీటిలో ఆరు గ్రామాల రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశామని, ఏడు గ్రామాల్లో సరిహద్దు రాళ్ల పాతే పనుల పూర్తి చేశామని పేర్కొన్నారు. మండల సర్వేయర్ పి.అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

వేపాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని పార్టీ శ్రేణులంతా తిప్పికొట్టాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. ఈనెల 11 నుంచి ప్రారంభం కానున్న 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి'కార్యక్రమం నిర్వహణపై మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయాల వారీగా 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహించాలని, గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించడంతో పాటు రాత్రికి అక్కడే బస చేయాలన్నారు. మరుసటి రోజు ఉదయం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సి ఉంటుందన్నారు.సోంపురంలో ఈ కార్యక్రమం ఈనెల 11న ప్రారంభిస్తామని చెప్పారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, పంచాయతీరాజ్ ప్రాంతీయ కన్వీనర్ మెరపల సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రామ్మూర్తినాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పేదలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

- జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కోడూరులో వృద్ధుడికి చేస్తున్న ఈసీజీ పరీక్షలను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



మెంటాడ(గజపతినగరం రూరల్): పి.ఎస్.ఆర్.పురంలో రోగులకు మందుల కిట్ అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు



చీపురుపల్లిరూరల్: ఇటకర్లపల్లిలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శీరీష



గుర్ల: జమ్ములో వృద్ధులకు కళ్లద్దాలు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



దత్తిరాజేరు: చినకాదలోని శిబిరంలో వైద్య పరీక్షల చేయించుకుంటున్న ప్రజాప్రతినిధులతో ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు



మెరకముడిదాం: గర్భాం శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు



గంట్యాడ: కొండతామరపల్లిలో వృద్ధుడికి కళ్లద్దాలు అందిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



వేపాడ: కొండగంగుబూడిలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



శృంగవరపుకోట: ఎస్.కోట సచివాలయం-1 వద్ద శిబిరంలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



కొత్తవలస: వీరభద్రపురంలో వృద్ధురాలికి హెల్త్ కార్డు అందజేస్తున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



జామి: అట్టాడలోని సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సరయు



బొండపల్లి: నెలివాడలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

మెరకముడిదాం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదప్రజల ఆరోగ్యానికి రక్షలా, కొండంత అండగా నిలుస్తోందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గర్భాం గ్రామ సచివాలయం-2లో మంగళవారం నిర్వ హించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నేత్ర వైద్యపరీక్షలు చేయించు కున్న అనంతరం వివిధ విభాగాలకు సంబం ధించి వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఎంతమంది రోగులు వైద్యసేవల కోసం నమోదు చేయించుకున్నారని ప్రశ్నించగా...311మంది పేర్లు నమోదు చేయించుకున్నారని సిబ్బంది వివరించారు. అలాగే అక్కడ అంగన్‌వాడీ కార్య కర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ను సందర్శించి, వంటకాలను రుచి చూశారు. డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయ కులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె. ప్రసా ద్, బూర్లె నరేష్‌కుమార్, తాడ్డి చంద్ర, సత్తారు జగన్‌మోహన్‌రావు, స్థానిక సర్పంచ్ గర్భాపు గాబ్రియల్, ఎంపీడీఓ ఎం.రత్నం, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండలం కోడూరు పంచాయతీలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆనందంగా ఉంటాయని భావించి ఆరోగ్య సురక్ష కార్య క్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని, 105 రకాల మందులు ఉచితంగా అందజేస్తారని పేర్కొ న్నా రు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా చేయిస్తారని చెప్పారు. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డీఎంహెచ్ఓ భాస్కరరావు, వైద్య నిపుణులు భారతి, నితిన్‌కుమార్, స్థానిక వైద్యాధికారులు ఎన్.దీప్తి, ఎం.అనిల్‌కుమార్, సీహెచ్ఓ కె.సత్యం నాయుడు, ఎంపీడీఓ జి.భాస్కరరావు, తహసీల్దార్ టి. గోవింద్, స్థానిక సర్పంచ్ గేదెల కృష్ణవేణి, ఉపసర్పంచ్ గేదెల శంకరరావు, నాయకులు గేదెల ఆదినారాయణ,గవిడి సన్యాసి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, యడ్ల అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్ పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత

- బొండపల్లి: నెలివాడ గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు ప్రారంభించారు. ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని వారు అన్నారు. తహసీల్దార్ డి.జి.ఎం.ఎస్.ఎన్.ప్రసాదరావు, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, నెలివాడ, కెరటాం గ్రామాల సర్పంచ్‌లు తాళ్లపూడి కీర్తి, నంబూరి రాజేష్,వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, తాళ్లపూడి అప్పలనాయుడు పాల్గొన్నారు.
- జామి: అట్టాడలో వైద్యశిబిరాన్ని ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు ప్రారంభించారు. అలమండ వైద్యాధికారి కె.వి.ఎస్.పద్మావతి, జామి పీహెచ్‌సీ వైద్యాధికారి వనజ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితం గా మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, ఎంపీడీఓ సతీష్, డీటీ సునీత, సర్పంచ్ అమ్మన్నదొర పాల్గొన్నారు.
- మెంటాడ(గజపతినగరం రూరల్): పి.ఎస్.ఆర్.పురంలో నిర్వహించిన సురక్ష శిబిరాన్ని జెడ్పీటీసీ గార తవుడు ప్రారంభించారు. రోగులకు మందుల కిట్లను అందజేశారు. సర్పంచ్ కారునాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, నాయకుడు బెల్లాన త్రినాథరావు పాల్గొన్నారు.
- గుర్ల: జమ్ము గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు ప్రారంభించారు. రోగులకు మందులతో పాటు కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కళ్లద్దాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, వైద్యాధికారి అక్బాబ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి, తహసీల్దార్ పద్మావతి పాల్గొన్నారు.
- చీపురుపల్లిరూరల్: ఇటకర్లపల్లిలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ,జెడ్పీటీసీ వలిరెడ్డి శీరీష ప్రారంభించారు. సర్పంచ్ మీసాల వెంక టరమణ, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇప్పిలి అనంతం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, తహసీల్దార్ ఎం.సురేష్, ఈఓపీ ఆర్డీ అన్నపూర్ణాదేవి, వైద్యాధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.
- కొత్తవలస: వీరభద్రపురంలో నిర్వహించిన సురక్ష వైద్యశిబిరాన్ని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు,తహసీల్దార్ శ్రీనివాసమిశ్రా పర్యవేక్షించారు. వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వైద్యులు 340 మందికి వైద్యపరీక్షలు చేశారు. సర్పంచ్ గేదెల రాములమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు పాల్గొన్నారు.
- లక్కవరపుకోట: కొట్యాడ సచివాలయం వద్ద నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పరిశీలించారు. జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, సర్పంచ్ కొట్యాడ దేవి పాల్గొన్నారు.
- దత్తిరాజేరు: చినకాద సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు ప్రారంభించారు. వైద్యాధికారి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో 290 మందికి వైద్యులు వివిధ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. 8 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు.వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు,ఎంపీటీసీ అలజంగి అప్పలనాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,తహసీల్దార్ రమేష్,నాయకులు మురర్జీ,సన్యాసిరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గంట్యాడ: ప్రజారోగ్యంపై సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. కొండతా మరపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైద్యరంగంలో జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చి వైద్యశాఖలో ఖాళీలు లేకుండా చేశారని తెలిపారు. గతంలో పీహెచ్‌సీకి ఒక వైద్యుడు మాత్రమే ఉండేవారని, అత ను సెలవు పెడితే రోగులు ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లేవారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతీ పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించిందని చెప్పారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లాఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు, ఎంపీటీసీ ఎర్ర అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రంధిరామునాయుడు, జేసీఎస్ కన్వీనర్ రామ సూర్యం, పార్టీ సీనియర్ నాయకులు నారాయణమూర్తిరాజు, కోళ్ల కొండ లరావు, లచ్చిరెడ్డి కృష్ణ, పి.నారాయణమూర్తి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీఓ భవాని, వైద్యులు జగదీష్, అప్రూజసుల్తాన్ పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రానే లక్ష్యం

శృంగవరపుకోట: ఆరోగ్య ఆంధ్రప్రదేశే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట గ్రామ సచివాలయం-1 పరిధి చింతబడిలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరంలో ప్రజలకు వైద్యులు చేస్తున్న పరీక్షలు, అందిస్తున్న సేవలపై తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశం తో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం సఫలం కావాలంటే వైద్యా రోగ్యశాఖ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఎంపీపీ సొండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ డి.సంతోషికుమారి, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, పంచాయతీ విస్తరణాధికారి లక్ష్మి, ఈఓ సీహెచ్.కన్నబాబు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు వరం

వేపాడ: జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పేదలకువరమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొండగంగుబూడిలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి ఎమ్మెల్యేకు బీపీ చెక్ చేశారు. శిబిరంలో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై వైద్యాధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకు న్నారు. సచివాలయం పరిధిలో గిరిజన గ్రామాల్లో చేసిన సర్వేలో ప్రజలకు ఆరువేల టెస్టులు చేశామని వైద్య బృందం తెలిపింది. శిబిరంలో నిర్వహించిన వైద్యసేవల్లో పదిమందిని ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన వెంట స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

'జగనన్నకు చెబుదాం'తో సమస్యల పరిష్కారం

- సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ పథకాలు మంజూరవుతున్నాయని, వివిధ రకాల సమస్యల వల్ల ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ఆ సమస్యలను పరిష్కరించి, పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించుకుని బిల్లులు పొందని వారి వివరాలను 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. 60 ఏళ్ల వయస్సు ఉండి, ఆధార్ కార్డులో తక్కువ వయస్సు నమోదైతే అలాంటి వారి వివరాలను జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. అలాంటి దరఖాస్తులను కలెక్టర్ మెడికల్ బోర్డుకు పంపిస్తారని, తర్వాత వైద్యులు దరఖాస్తుదారులను పరీక్షించి వయస్సు నిర్ధారణ ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, తద్వారా పింఛన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్‌శాఖ చర్యలతో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. చైర్మన్ స్పందిస్తూ విద్యుత్ శాఖపై త్వరలో ప్రత్యేక సమీక్ష నిర్వహించుకుందామని స్పష్టం చేశారు. 'గడప గడపకు మన ప్రభుత్వం',ఉపాధిహామీ పథకం, మండల పరిషత్ నిధులతో చేపడుతున్న పనులకు సంబంధించి బిల్లులను అప్‌లోడ్ చేయడంలో ఇంజినీరింగ్ అధికారులు జాప్యం చేస్తున్నారని ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సకాలంలో బిల్లులు అప్‌లోడ్, బిల్లుల చెల్లింపు జరగకపోతే ఎలా అని ఇంజనీరింగ్ అధికారుల ను ప్రశ్నించారు. వారం రోజుల్లో బిల్లులు మొత్తం అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూ.. పంచాయతీ రాజ్ ఈఈతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైస్ ఎంపీపీలు పతివాడ ల క్ష్మి, గడి రమణమ్మ, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, ఎంపీడీఓ రామకృష్ణరాజు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

జామి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. స్థాని క మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సబ్బవరపు అరుణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్సీ అతిథిగా హాజరయ్యారు.అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా ప్రగతిని వివరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి విజయవంతం చేయా లని కోరారు. జెడ్పీటీసీ సరయు మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా అధిక లోడ్ లతో వాహనాల రాకపోకలు సాగిస్తుండంతో మండలంలోని పలు గ్రామాల రోడ్లు దెబ్బతిన్నాయని అన్నారు.మరమ్మతులు చేసేలా ఆర్అండ్‌బీ అధికారులు చొరవ చూపాలని కోరారు. విద్యుత్ సమస్యలపై పలువురు ప్రజాప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించారు. వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, ఎంపీడీఓ ఎం.సతీష్,ఏఓ కిరణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ వెంకటరావు,ఎంఈఓ జయశ్రీ పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమంపై కొండతామరపల్లి జంక్షన్‌లోని బాలాజీ కల్యాణ మండపంలో మండల వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సచివాలయం పరిధిలోనూ 'ఎందుకు ఆంధ్రాకు జగనేకావాలి' కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి, స్థానిక నాయకులు,కార్యకర్తలతో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సహపంక్తి భోజనం చేయాలని చెప్పారు. మండల నాయకులు గ్రామాల్లో పల్లె నిద్ర చేయాలని, ప్రజలకు గత టీడీపీ ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను, సీఎం జగన్ అమలు చేసిన పథకాలను వివరించాలని స్పష్టం చేశారు.

తప్పు చేయలేదని చెప్పలేకపోతున్నారు :

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తప్పు చేయలేదని ఆ పార్టీ నాయకులు చెప్పలేక పోతున్నారని ఎమ్మెల్యే అప్పలనరసయ్య ప్రశ్నించారు. ఎల్లో మీడియాకు టీడీపీ నాయకుల తప్పులు కనబడడం లేదని, వారికి టీడీపీ నాయకులు అవతార పురుషుల్లా కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏం చేసారో చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన వర్రి నరసింహ మూర్తిని, మండల అధ్యక్షుడిగా నియమితులైన రంధి రామునాయుడును సన్మానించారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, పార్టీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ వెలగాడ రామసూర్యం, నాయకులు నారాయణమూర్తిరాజు,కృష్ణ, అప్పలనాయుడు, నారాయణమూర్తి, కొండలరావు పాల్గొన్నారు.

ఆర్బీకే భవనం ప్రారంభం



ఆర్బీకే భవన ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కోడూరులో సుమారు రూ. 21లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం(ఆర్బీకే) భవనాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు,ఎరువులు గ్రామాల్లోనే ఆర్బీకేల ద్వారా అందిస్తున్నామని చెప్పారు. స్థానిక సర్పంచ్ గేదెల కృష్ణవేణి,ఉప సర్పంచ్ గేదెల శంకరరావు, నాయకులు గేదెల ఆదినారాయణ,గవిడి సన్యాసి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరామలనాయుడు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు లెంక శ్రీరాములు, యడ్ల అప్పారావు, జేసీఎస్ మండల కన్వీనర్ పొన్నాడ కుమార్ పాల్గొన్నారు.

శ్రమదానం

చీపురుపల్లి: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని దేవాంగులవీధిలో ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం శ్రమదానం చేశారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి తిరుమల పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పథకాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, కడుబండి



కెంగువలో మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



కొండగంగుబూడిలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

మెంటాడ(గజపతినగరం రూరల్): రాష్ట్రంలో పేదరికం నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. కెంగువ గ్రామంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలున్నాయా అని ప్రజలను ఆరా తీశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలు సైతం జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా మంజూరయ్యేవి కాదని, ఆ పార్టీ సానుభూతిపరులకు, లంచాలు ఇచ్చే వారికే పథకాలు అందేవని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సిఫార్సులు, పైరవీలకు తావులేదని, అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు మంజూరవుతున్నాయని చెప్పారు. జెడ్పీటీసీ గార తవుడు, సర్పంచ్ కొండల సూరప్పడు,ఎంపీటీసీ కొండల సునీతకుమారి, తహసీల్దార్ అరుణకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు బూడి వెంకటరావు,బెల్లాన త్రినాథరావు, లెంకశ్రీను, మజ్జి రామకృష్ణ, గుడివాడ అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్లు సూ రీడు, నారాయణరావు,గణేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

వేపాడ: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌ను ప్రజలంతా ఆశీర్వదించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. కొండగంగుబూడిలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించారు. అనంతరం సారవానిపాలెం గిరిజన గ్రామానికి వెళ్లారు. మార్గం మధ్యలో ఉన్న గెడ్డను పరిశీలించారు. త్వరలో గెడ్డపై కల్వర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటరావు, పంచాయతీరాజ్ ప్రాంతీయ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, సర్పంచ్ బంగారయ్య, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ, నాయకులు వెంకటరావు, కన్నబాబు, అప్పలసత్యనారాయణ పాల్గొన్నారు.